# 'ఉద్యోగ పతి అవార్డు-24'కు ఎంపికైన బండారి దయానంద్



హైదరాబాద్, డిసెంబర్ 21 (అక్షర వేదం) : ప్రముఖ పారిశ్రామికవేత్త, ఎస్.డి.ఎస్.ఎం.సి గ్రూప్ ఆఫ్ కంపెనీస్ చైర్మన్ బండారి దయానంద్ యాదవ్ ను ఉద్యోగ పతి అవార్డు-24 కు ఎంపిక చేసినట్టు తెలంగాణ సిటిజన్ కౌన్సిల్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ రాజ్ నారాయణ ముదిరాజ్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రపంచ వ్యాపారవేత్త రతన్ టాటా 86వ జయంతి ఉత్సవాలను పురస్కరించుకొని ఈనెల 28న తెలంగాణ సారస్వత పరిషత్ ఆడిటోరియంలో జరిగే ఉత్సవాలలో ఈ అవార్డు ప్రధానం చేస్తారని అన్నారు. ప్రముఖ సెక్యూరిటీ కంపెనీ ఎస్.డి.ఎస్.ఎం.సి గ్రూప్ ఆఫ్ కంపెనీ చైర్మన్ బండారి దానంద్ యాదవ్ ఆదర్శ్ హిందీ మహా విద్యాలయం నుండి విద్యార్థి సంఘం యూనియన్ అధ్యక్షులుగా మూడు సార్లు 1974 నుంచి 1976 సంవత్సరంలో, భారత స్కాట్స్ అండ్ గైడ్స్ లో ఎన్నో సేవలు కార్యక్రమాలు నిర్వహించారు. బీకాం, ఎంబీఏ పూర్తి చేసి తన కంపెనీ ద్వారా 2275 మందికి ఉపాధి కల్పిస్తున్నారు. భారత జాతీయ రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా సేవారత్న పురస్కారం, సమాజసేవలో మదర్ థరిస్సా స్మారక అవార్డు అందుకున్నారు. సమాజానికి, పేదలకు విద్య కోసం స్కాలర్ షిప్ లు, నిరుద్యోగులకు ఉద్యోగాలు, ఆకలితో ఉన్నవారికి ఆహారం అందజేసి ఎన్నో సంస్థల ద్వారా ప్రశంసలు, అవార్డులు అందుకున్నారు. దయానంద్ యాదవ్ కుమార్తె ఆర్థోపెడిక్ సర్జన్ గా గాంధీ ఆస్పత్రిలో సేవలందిస్తున్నారు. రెండో కుమార్తె అమెరికా దేశంలో ప్రముఖ సాఫ్ట్వేర్ కంపెనీ ఇంజనీర్గా, కుమారుడు అమెరికా దేశ ఆర్మీలో చేరి సాఫ్ట్వేర్ కంప్లీట్ చేసి అక్కడ సాఫ్ట్వేర్ సిటిజెన్ గా సేవలందిస్తున్నారు.

# 'రతన్ టాటా ఎక్సలెన్సీ అవార్డు-24'కు ఎంపికైన ప్రొ.జహంగీర్



హైదరాబాద్, డిసెంబర్ 21 (అక్షర వేదం) : ప్రముఖ బిజినెస్ మేనేజ్మెంట్ అధినేత ఉస్మానియా యూనివర్సిటీ డిపార్ట్మెంట్ ఆఫ్ బిజినెస్ మేనేజ్మెంట్ హెచ్ఓడి సీనియర్ ప్రొఫెసర్ వై.జహంగీర్ కు రతన్ టాటా ఎక్స్ లెన్సీ అవార్డు-24కు ఎంపిక చేసినట్టు తెలంగాణ సిటిజన్ కౌన్సిల్ రాష్ట్ర శాఖ అధ్యక్షులు డాక్టర్ రాజనారాయణ ముదిరాజ్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 28న రతన్ టాటా 86వ జయంతి ఉత్సవాలను పురస్కరించుకొని తెలంగాణ సారస్వత పరిషత్ ఆడిటోరియంలో నిర్వహించే ఉత్సవాలలో ఈ అవార్డులు ప్రొ.జహంగీర్ కు ప్రధానం చేస్తారని తెలిపారు. ప్రొఫెసర్ జహంగీర్ పర్యవేక్షణలో 20 మందికి ఓయూ నుండి పిహెచ్డి పట్టాలు పొందారు, ఇంకా 8 మంది పిహెచ్డి విద్యార్థులు పనిచేస్తున్నారు. మార్కెటింగ్ లో యూజీసీ ద్వారా 42 ఆర్టికల్స్ పబ్లిష్ అయ్యాయి. బిజినెస్ అనాలైటిక్ రూరల్ మార్కెటింగ్ లో నాలుగు పుస్తకాలు ఎడిటర్ గా ఉండి ప్రచురించి అందరి మన్నలు పొందారు. జాతీయ అంతర్జాతీయ సదస్సులు బిజినెస్ డైనమిక్ లో నిర్వహించి నేషనల్ సెమినార్లు నిర్వహించి ఎన్నో అందుకున్నారు. గతంలో ఓయూ వైస్ ప్రిన్సిపాల్ గా, అడిషనల్ కంట్రోల్ ఆఫ్ ఎగ్జామినేషన్ గా చేసి ప్రస్తుతానికి గెస్ట్ హౌస్ డైరెక్టర్ గా, ప్లేస్మెంట్ ఆఫీసర్ గా ఉండి విద్యార్థులకు ఎన్నో మార్గదర్శకాలు బిజినెస్ పై ఎలా ఎదగాలి దానిపై ఎన్నో సూచనలు ఇచ్చి అందరి మన్నలు పొందారు.

# ఖనిలో ఘనంగా సైన్స్ ఫెయిర్




అక్షర వేదం/గోదావరిఖని: డిసెంబర్-21: గోదావరిఖని రమేష్ నగర్ లోని ఉషోదయ హై స్కూల్ లో శనివారం ఘనంగా సైన్స్ ఫెయిర్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు కొత్త శ్రీనివాస్ రెడ్డి కరస్పాండెంట్ అధ్యక్షత వహించగా ముఖ్య అతిథులు కార్పొరేటర్ ముస్తఫా, ట్రస్మా జిల్లా అధ్యక్షులు రవీందర్ రెడ్డి హాజరై విద్యార్థులను అభినందించారు. ఒకటవ తరగతి నుండి పదవ తరగతి విద్యార్థులు ప్రదర్శించిన వివిధ 64 ఎగ్జిబిషన్లో 9వ తరగతి పదవ తరగతి విద్యార్థులు ప్రదర్శించిన వాటర్ డ్యామ్ సిస్టం పోషకులను అతిథులను బాగా ఆకర్షించాయి. అతిథులు మాట్లాడుతూ, విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకతను వెలుగు తీయడానికి సైన్స్ ఫెయిర్ ఎంతగానో ఉపయోగపడుతుందని, మరింత జ్ఞానాన్ని సంపాదించుకొని రాష్ట్రస్థాయిలో ప్రదర్శనలు నిర్వహించాలని విద్యార్థులను కోరారు. ఈ కార్యక్రమంలో ట్రస్మా రామగుండం కార్పొరేషన్ అధ్యక్షులు సమ్మరావు, ట్రస్మ రాష్ట్ర ఉపాధ్యక్షులు యాదగిరి గౌడ్, పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు రవీందర్ రెడ్డి , జిల్లా సెక్రెటరీ తిరుపతిరెడ్డి , నోయల్ జోసఫ్ లక్కాకుల రవి పాఠశాల వైస్ ప్రిన్సిపాల్ ఏ ఆర్ ఎడ్విన్ శైలజ, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థులు పోషకులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించిన జాతీయ ఎస్సీ కమిషన్ సభ్యులు వడ్డేపల్లి రామ్ చందర్







అక్ష వేదం/గోదావరిఖని: డిసెంబర్20: గోదావరిఖని జిఎం ఆఫీస్ వద్ద భారతరత్న బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహాన్ని ఘనంగా ఆవిష్కరించారు. ఎస్సీ ఎస్టీ వెల్ఫేర్ అసోసియేషన్ 1630/ 1982 సంఘం ఆవిర్భవించి 42 వసంతాలు పూర్తి అయిన సందర్భంగా శనివారం ముఖ్య అతిథులుగా జాతీయ ఎస్సీ కమిషన్ సభ్యులు వడ్డెపల్లి రామ్ చందర్, రాష్ట్ర ఎస్సీ కమిషన్ సభ్యులు రేణికుంట్ల ప్రవీణ్ హాజరై అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అతిథులు మాట్లాడుతూ, అంబేద్కర్ ఆశయాలను కొనసాగించాలని, ప్రపంచ మేధావి భారతదేశానికి రాజ్యాంగాన్ని అందించిన మహానుభావుడు అంబేద్కర్ అని కొనియాడారు. అంబేద్కర్ రచించిన రాజ్యాంగం వల్లే మనకు కలిగిన హక్కులు అవకాశాలను అందరికీ అందేలా సహకరించాలని సూచించారు. కార్మికుల హక్కుల విషయంలో రాజీ పడేది లేదని హక్కుల సాధన కోసం నిరంతరం కృషి చేయాలని కమిషన్ యొక్క పరిధి హక్కుల గురించి వివరించారు. ఏరియా ఉపాధ్యక్షులు జనగామ నరసయ్య అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో జిఎం డి లలిత్ కుమార్ తోపాటు అధికారులు, అసోసియేషన్ అధ్యక్షులు యాట ఓదెలు, చీఫ్ అడ్వైజర్ పులిమోహన్, జనరల్ సెక్రెటరీ గంగారపు లింగమూర్తి, డిప్యూటీ జనరల్ సెక్రెటరీ ఆరెపల్లి రామచందర్, నాయకులు బడికెల కృష్ణ, నాతరి రాయమల్లు, రమేష్, ప్రవీణ్ కుమార్, దేవయ్య, రాజశేఖర్, శంకర్, రాజలింగు, తిరుపతి, ఉమేందర్, రమేష్, ముదుసు రమేష్, కళ్యాణ్, అశోక్, కుమార్ రాజేందర్ పాల్గొన్నారు.

# అంతర్జాతీయ వలసదారుల దినోత్సవం



అక్షర వేదం/కోరుట్ల డిసెంబర్ 21: వలస వెళుతున్న పౌరులందరి కో సం ఐక్యరాజ్య సమితి డిసెంబర్ 1 8 ని అంతర్జాతీయ వలసదారుల దినోత్సవంగా (ఇంటర్నేషనల్ మైగ్రంట్స్ డే)గా ప్రకటించింది ఈమేరకు ఐక్యరాజ్య సమితి సర్వప్రతిని ధి సభ (యునైటెడ్ నేషన్స్ జనరల్ అసెంబ్లీ)31 ఏళ్ల క్రితం18 డిసెంబర్ 1990 సంవత్సరంలో జరిగినసమా వేశంలో అందరు వలస కార్మికులు వారి కుటుంబ సభ్యుల హక్కుల ర క్షణ గురించి ఒక తీర్మానాన్ని ఆమో దించింది అని ప్రవాసి మిత్ర లేబర్ యూనియన్ యూఏఈ దుబాయ్ అధ్యక్షులు బత్తిని రాజాగౌడ్ అన్నా రు రాజగౌడ్ అబుధాభిలోమాట్లా డుతూఉన్న ఊరిలో ఉపాధి ఉద్యో గ అవకాశాలు సన్నగిల్లడం వలసలకు ఒక కారణం కాగా అధిక వేత నాలు మరింత మెరుగైన జీవనం కోసం వేరే ప్రాంతాలకు వెళ్లడం మ రొక కారణం పల్లెల నుండి పట్టణా లకు గానిఒక రాష్ట్రం నుండి మరొక రాష్ట్రానికి గాని వెళ్లడాన్ని అంతర్గ త వలసలు అంటారు ఒకదేశం నుండి మరొకదేశానికి వెళ్లడాన్ని అంతర్జాతీయ వలసలు అంటారు. ఎన్నారైలకు ప్రాగ్జీఓటింగు (ప్రతినిధి ద్వారా పరోక్ష పద్ధతిలో ఓటు వేయడం)లేదా ఆన్ లైన్ ఓటింగు సౌక ర్యం కల్పించడానికి అన్ని ప్రభుత్వా లు ప్రయత్నాలు చేయాలి భారత విదేశాంగ మంత్రి గల్ఫ్ దేశాలలో పర్యటించి ఎప్పటికప్పుడు పరిస్థి తిని సమీక్షి%శీ%చాలి అని రాజాగౌడ్ అన్నారు అదేవిధంగా విదేశీ వ్యవ హారాల మంత్రిత్వ శాఖ వారు ముంబయి లో ఏర్పాటు చేసిన వి ధంగా విదేశ్ భవన్ నుహైదరాబాద్ లో ఏర్పాటు చేయాలితెలంగాణ ప్ర భుత్వం ప్రవాసీ తెలంగాణ దివస్ ను అధికారికంగా నిర్వహించాలి అని రాజా గౌడ్ అని అన్నారు అదే విధంగా కార్మికులు నిషేధించిన కొ న్ని మందులను అపరిచితులు ఇ చ్చిన పార్సిల్లను వెంట తీసుకొని గల్ఫ్కు రావద్దుఅనిఅన్నారు లెబర్ కాంట్రాక్ట్ ప్రకారం వేతనం సౌకర్యా లు కంపనీ వివరాలు పక్కగా తెలు సుకొని రావాలి మరియూ ప్రభుత్వ గుర్తింపు పొందిన ఏజెన్సీ ద్వార గ ల్ఫ్ కు రావాలి అని రాజా గౌడ్ అ న్నారు గల్ఫ్ కు కొత్తగా వచ్చిన కా ర్మికులకు పలు సూచనలు చేశా రుగల్ఫ్ దేశాలలో వాతావరణ మా ర్పులు వలస కార్మికుల ఆనారోగ్య సమస్యలు మరియు మరణాలు వాతావరణ మార్పులు లింగ సమా నత్వం వలస కార్మికుల హక్కులు గల్ఫ్ నుండి వాపస్ వచ్చిన కార్మి కుల పునరావాసం పునరేకీకరణ పథకాల అమలులో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల పాత్ర అనే అంశంపై ఈ సమావేశాల్లో రాజా గౌడ్ ప్రసం గించా గల్ఫ్ దేశాల్లో నిర్మాణ రంగ కార్మికులు ఎదుర్కుంటున్న అనేక సమస్యలను రాజా గౌడ్ దృష్టికి కార్మికులు తీసుకెళ్లారు ఈ కార్య క్రమాల్లో సాయి రమేశ్ రాజు ప్రశ తు కిరణ్ ప్రమోదు ప్రభాకర్ రెడ్డి మనోజ్ గల్ఫ్ కార్మికులు పాల్గొ న్నారు.

# కలిసి కట్టుగా ముందుకెళదాం

**● జగిత్యాల జిల్లా అధ్యక్షుడు గనవేని మల్లేష్ యాదవ్**

అక్షర వేదం/కోరుట్ల డిసెంబర్ 21: జగిత్యాల జిల్లా వ్యాప్తంగా ఉన్న యాద వులందరం కలిసి కట్టుగా ముందుకెళ దామని యాదవ సం ఘం అడహాక్ కమి టీ జగిత్యాల జిల్లా అధ్యక్షుడు గనవేని మల్లేష్ యాదవ్ జిల్లా కార్యవర్గ సభ్యు డు చిర్రం ప్రకాష్ యాదవ్ అన్నారుజగిత్యాల మండలం గూట్రాజ్ పల్లి గ్రా మంలో యాదవ సంఘ సభ్యు లతో సమావేశం అయ్యి సభ్యత్వాలు సంఘ బలోపేతం యాదవుల ఐక్యత కోసం తీసుకోవలసిన కా ర్యాచరణ తదితర విషయాలు చ ర్చించారు అనంతరం సంఘ సభ్యు లు మొత్తం 76 మంది సభ్యులు సభ్యత్వం తీసుకోవడానికి ముందు కు రాగ సభ్యత్వం తీసుకున్న స భ్యులకు సభ్యత్వ రసీదులను జి ల్లా అధ్యక్షుడు మల్లేష్ యాదవ్ అందించా రుఈ కార్యక్రమంలోయాదవ సంఘం అడహాక్ కమిటీ మండల ఇంచార్జ్ బైరి మహేష్ యా దవ్ జుర్రు శ్రీనివాస్ యాద వ్ మోతుకు మహేష్ యాదవ్ మాజీ స ర్పంచ్ జలందర్ యాదవ్ సంఘ సభ్యు లు లాలిచావుల గంగయ్య యాదవ్ బీనవేణి ఎల్లయ్య యాదవ్ జుర్రు కొము రయ్య యాదవ్ నె త్తేట్ల శివయ్య యాద వ్ జంగిలి గోవ ర్ధన్ యాదవ్ జుర్రు మహే ష్ యాదవ్ సుధాకర్ యాదవ్ రమేష్ యాదవ్ లింగయ్య యాదవ్ కొముర య్య యాదవ్ సంఘ సభ్యులు పాల్గొ న్నారు.



# పారిశుద్ధ్య పనులను పరివేక్షించిన కమిషనర్



అక్షర వేదం/కోరుట్ల డిసెంబర్ 21: మున్సిపల్ కమిషనర్ టి మోహన్ మెట్ పల్లి లోని చర్చిలలో పర్యటించి పారిశుద్ధ్య పనులను పరివేక్షించినారు కమిషనర్ మాట్లాడుతూ వచ్చే క్రిస్మస్ పండుగ పురస్కరించుకొని ముందస్తుగా అన్ని చర్చిలలో పారిశుద్ధ్య పనులు చేపట్టడం జరుగుతుందని తెలిపినారు క్రిస్మస్ పండుగ రోజు మెట్ పల్లి లోని అన్ని చర్చిలలో పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని బ్లీచింగ్ పౌడర్ చల్లాలని మున్సిపల్ సిబ్బందికి ఆదేశించామన్నారు ఈ కార్యక్రమం లో ఇన్చార్జి సానిటరీ ఇన్స్పెక్టర్ ర త్నాకర్ ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ వి ష్ణు ముజీబ్ నిజాం నరసయ్య అశో క్ నరేష్ పారిశుద్ధ్య సిబ్బంది పాల్గొన్నారు.

# స్ఫూర్తి మానసిక వికలాంగుల ఆశ్రమంలో ముందస్తు క్రిస్మస్ వేడుక



అక్షరవేదం/పెద్దపల్లి: క్రిస్మస్ వేడుకలు జరుపుకుంటున్న క్రైస్తవ సమాజం..దీనులకు,అవసరత లో ఉన్నవారికి సహాయ సహకారాలు చేయాలని రచయిత,సామాజిక కార్యకర్త పల్లె శాంతిరాజ్ పిలుపునిచ్చారు.నిర్భాగ్యులను వారి దుఃఖ సమయంలో పరామర్శించడంలో నిజమైన క్రిస్మస్ ఆనందం దాగి ఉందని ఆయన అన్నారు.పెద్దపల్లి పట్టణంలోని స్ఫూర్తి మానసిక వికలాంగుల కేంద్రంలో క్రిస్మస్ కేకును కట్ చేసి,కేకులను పంచారు.చలి తీవ్రమవుతున్న నేపథ్యంలో సోమగూడెం ప్రాంతానికి చెందిన అరేపల్లి డేవిడ్ సౌజన్యంతో ఆశ్రమంలోని మానసిక వికలాంగులకు దుప్పట్లను అందించారు.ఈ కార్యక్రమంలో ఈదునూరి రమేష్ పులిపాక అబ్రహం,అశోక్ కిరణ్ పాల్గొన్నారు.

# మునిసిపల్ కౌన్సిలర్ వినూత్న రీతిలో నిరసన..



అక్షరవేదం/పెద్దపల్లి: పెద్దపల్లి మున్సిపల్ పరిలోని 12వ వార్డు కౌన్సిలర్ నాంసాని సరేష్ బాబు వినూత్న రీతిలో,మురుగు కాలువలో దిగి నిరసన. పెద్దపల్లి ఎల్లమ్మ చెరువు కట్ట పక్కన, నూతనంగా వేస్తున్న బీటీ రోడ్డు పక్కన డ్రైనేజీ నిర్మించాలని డిమాండ్.ఎల్లమ్మ చెరువు కట్ట రోడ్డు, డ్రైనేజీ కోసం మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి కోటి రూపాయలు మంజూరు చేయించారని, అట్టి నిధులతో బీటీ రోడ్డు నిర్మించి, డ్రైనేజీ నిర్మించకుండానే చేతులెత్తేసే ప్రయత్నం చేస్తున్నారని సరేష్ బాబు ఆరోపణ.అధికారులు వచ్చి హామీ ఇచ్చేంతవరకు మురుగు కాలువ నుండి బయటికి రానని స్పష్టం చేసిన కౌన్సిలర్ సరేష్ బాబు.

# క్రిస్మస్ మెగా సెలబ్రేషన్...



అక్షర వేదం/మంథని: మంథని మండలం సూరయ్య పల్లి లోని మేరీ మీడియా ట్రిక్స్ హైస్కూల్ ఈరోజు పెద్ద ఎత్తున క్రిస్మస్ పండుగ సంబరాలు అంగరంగ వైభవంగా జరిగాయి. పిల్లలు పలు సాంస్కృతిక కార్యక్రమాల లో పాల్గొన్నారు. పలు రకాల డ్యాన్సులతో అలరించారు. ఏసుక్రీస్తు జన్మ రహస్యాన్ని సంబంధిత పాత్రలు, వేషధారణలతో చాలా సంబరంగా ఈ ఉత్సవాన్ని జరుపుకున్నారు. కార్యక్రమంలో మంథని లో ని నలుగురు నాయకులు, సూరయ్యపల్లి గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# డబ్బా ప్రభుత్వ పాఠశాలలో అంతర్జాతీయ ధ్యాన దినోత్సవం

అక్షర వేదం/కోరుట్ల డిసెంబర్ 21: జగిత్యాల జిల్లా మెట్ పల్లి రెవి న్యూ డివిజన్ ఇబ్రహీంపట్నం మం డలం డబ్బా ప్రభుత్వ పాఠశాలలో అంతర్జాతీయ ధ్యాన దినోత్సవం సందర్భంగా పిల్లలకు హిందీ స్కూ ల్ అసిస్టెంట్ శ్రీ అల్లకట్టు సత్యానారాయణ ధ్యానము చేసే విధానం లాభాలు ధ్యానం వల్ల పొందే ప్రశాం తత ఏకాగ్రత శాంతి ఉన్నతమైన అభివృద్ధి సాధ్యం అవుతుందని తెలిపారు.పాఠ శాల ప్రధాన ఉపాధ్యాయులు తనుగుల రమేష్ ఉపాధ్యాయులు చిలు ముల రాజేష్ ఆడెపు నరేష్ వేము ల నర్సయ్య విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



